


సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 20 ఏప్రిల్ 2025 పేజీలు 8


# భూభారతి చట్టం

## రైతుల భూ సమస్యలు తీర్చే చట్టమే..

**- రెవెన్యూ గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు కన్నీరు తుడిచే, పేదలకు భద్రత కల్పించే ప్రభుత్వమే ఇందిరమ్మ ప్రభుత్వం, వందేళ్ళకు కనుగుణంగా రూపొందించిన చట్టం భూ భారతి చట్టం, అవసరమైతే ప్రజలు సూచించిన అంశాలను సవరణ ద్వారా చట్టంలో చేరుస్తాం, రైతుల కన్నీటిని తుడవటానికి తీసుకొచ్చిన చట్టమే భూభారతి, జిల్లాలో ఒక్క మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరుగుతుంది, ప్రభుత్వం ఒక చట్టం రూపొందిస్తే ఆ చట్టం పేదవాడికి చుట్టంలాగా ఉండాలి, ఆధార్ లాగే భూధార్ నెంబర్ త్వరలో ఇవ్వబోతున్నాం, భూ భారతి చట్టం అందరికీ ఉపయోగపడేలా రూపొందించడం జరిగింది, ,రెవెన్యూ గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా పర్యాటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానీకి హెలికాప్టర్ ద్వారా చేరుకోగా హెలిపాడ్ దగ్గర పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కి రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేకూచకుళ్ళ రాజేశ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం నాగర్ కర్నూల్ మండల పరిధిలో గల గగ్గలపల్లి గ్రామంలోని తేజ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం- 2025 పై అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏదైనా చట్టం చేస్తే వందేళ్ళకు సరిపడే విధంగా చట్టం చేయాలని సూచించారు. భూభారతి చట్టం వందేళ్లకు సరిపడా విధంగా ఉందన్నారు. ఒక రూపాయి చెల్లించకుండా రైతులు నేరుగా తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. మే 1 నుండి ప్రతి రెవెన్యూ గ్రామాలకు అధికారులు వచ్చి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. గ్రామాలకే రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలను పరిష్కరిస్తారని భరోసా కల్పించారు. రైతులకు భూభారతి చట్టం అమలు విషయంలో ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా సామాన్య ప్రజానీకానికి మేలు జరుగుతుందని తెలియజేశారు. ఇందిరా గాంధీ ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు సాగు భూములను ప్రజలకు ఇచ్చిన చరిత్ర అని,

మిగతా 2లో







## భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరూ అవగా హన కలిగి ఉండాలని, ఈ చట్టం ఎంతో సులభమైన, సరళమైనదని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రం సమీపంలోని సింగారం చౌరస్తా వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు కు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తో పాటు స్తానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి హాజరయ్యారు. సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 14 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ భారతి పోర్టల్ ను ప్రారంభించారని, అదే రోజు కలెక్టర్ల తో సీఎం కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి పోర్టల్ లో ఉన్న నియమ నిబంధనల గురించి వివరించారని చెప్పారు. కలెక్టర్లతో పాటు రెవిన్యూ అదనపు కలెక్టర్లు, సీనియర్ రెవిన్యూ ఉన్నతాధికారులు ఈ కొత్త చట్టం లో ఉన్న రూల్స్ గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగేలా సదస్సులు నిర్వహించాలని సీఎం ఆదేశించడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. అయితే ఈ నెల 17న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలోని మద్దూరు మండలం కాజీపూర్ లో పోర్టల్ పై నిర్వహించిన రెవెన్యూ అవగాహన సదస్సు ను ప్రారంభించారని తెలిపారు. ఆ సదస్సులో మూడు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాట్లు చేసి రైతుల నుంచి అధికారులు దరఖాస్తు స్వీకరించడం జరిగిందని, ఆయా దరఖాస్తుల ను భూ భారతి పోర్టల్ లో నమోదు చేసి వారి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో 33 మ్యాడుల్స్ ఉన్నా ఏది దేనికోసమో తెలిసేది కాదని, కానీ ఈ కొత్త చట్టం లో సులభతరమైన, అందరికీ అర్థమయ్యేలా 11 మ్యాడుల్స్ ఉన్నాయన్నారు. చాలా సింపుల్ గా పోర్టల్ వెబ్ సైట్ చేశారన్నారు. గతంలో సాదా బైనామా ఒక్కటి కూడా చేయలేదని, కోర్టు స్టే కూడా ఉన్నదని చెప్పారు. ఇప్పుడు సీసీ ఎల్ ఏ నుంచి కోర్టు స్టే ను వెకెంట్ చేయిస్తారన్నారు. కొత్త పోర్టల్ లో సింగిల్ ఆఫీసర్ కు అధికారాలు ఇచ్చారని,

మిగతా 2లో

## ఫోటో కాల్ వివాదం

# మంత్రి ఎదుటి రసా బాస

**- ఎంపీ మల్లు రవి జోక్యంతో సద్దుమణిగిన వివాదం**



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ భూభారతి చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హైదరాబాదు నుంచి గద్వాల్ కి హెలికాప్టర్ లో చేరుకున్న మంత్రికి ఎంపీ కి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ సరిత తిరుపతయ్య అనంతరం గద్వాల్ నుంచి రోడ్డు మార్గాన ధరూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ భూభారత చట్టంపై అవగాహన సదస్సుకు బయలుదేరి వెళ్లారు అయితే సభ వేదిక పైకి మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌ను గద్వాల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సరిత తిరుపతయ్యను ఆహ్వానించకపోవడంతో వాగ్వివాదం చోటుచేసుకుంది మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్కు వేదికపైకి ఆహ్వానించకపోవడంతో అసహనంతో ఆయన తిరిగి వెళ్లారు ఇదే సందర్భంలో

మిగతా 2లో

## కూలి డబ్బుల కోసం 25న కలెక్టరేట్ ముట్టడి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ కూలీలకు మూడు నెల్ల నుండి డబ్బులు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ అన్నారు. శనివారం మండలంలోని బొక్కలోని పల్లి గ్రామంలో ఉపాధి ఫని ప్రదేశానికి వెల్లి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. కూలీలకు కనీస వేతనం కూడా అమలు చేయకుండా, కూలి డబ్బులను కూడా నెలల తరబడి పెండింగ్లో పెట్టడం అన్యాయమన్నారు. కనీసం మంచినీళ్లు, టెంటు, మెడికల్ కిట్లు అందిం చకపోవడం బాధాకరమన్నారు. తక్షణ మే కూలీలకు,ఉపాధి ఫిల్డ్ అసిస్టెంట్లు అందరికీ వేతనాలు కూలి డబ్బులు చెల్లించాలని లేనియెడల ఈనెల 25న కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాబు, నర్సింహులు, చెన్నయ్య, దాసు, ఖాదరయ్య, మంజుల, కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ ఎమ్మెల్యేని కలిసిన శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ పాలక మండలి సభ్యులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గుండె ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా ఎమ్మెల్యే డా, వంశీకృష్ణని శనివారం శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బీర%శీ% మాధవరెడ్డి ఆధ్వర్యంలో పాలక మండలి సభ్యులు ఈవో శ్రీవాస్ రావు కలసి పరామర్శించారు, శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో అర్చకులు వీరయ్య శాస్త్రి ఆశీర్వచనం ఇచ్చి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి ఆశీర్వాదం, ఎమ్మెల్యే డా,,వంశీకృష్ణ, డాక్టర్ అనురాధ కుటుంబానికి ఆరోగ్యంగా వుండాలని వేదపండితులు ఆశీర్వచనం అందించారు. పది రోజుల్లో శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం దర్శనం కోసం వస్తాను, శ్రీఉమామహేశ్వర దేవస్థానం అభివృద్ధి కోసం పూర్తి నిబద్ధతతోపనిచేయాలని రాష్ట్రంలోనే ఉమామహేశ్వర దేవస్థానాన్ని అభివృద్ధి కోసం కృషి చేస్తానని, త్వరలోనే ఉమామహేశ్వంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం మొదలు పెడతాం అని డాక్టర్ వంశీకృష్ణ వారికి తెలిపారు పూర్తిగా ఆరోగ్యం మెరుగు పడి శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆశీర్వాదంతో అచ్చంపేట ప్రజలకు అందుబాటులో ఉండాలని చైర్మన్ పాలక మండలి తరుపున ఆ భగవంతున్నిజ కోరుకుంటున్నామని తెలిపారు.

## బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని బస్టాండు, తహసిల్దార్ కార్యాలయం ఎదుట, పాలమూరు చౌరస్తాలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీసింగ్, స్థానిక స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకొచ్చి ప్రజలకు అనుగుణంగా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు, మండుతున్న ఎండలో అవసరం ఉంటే తప్ప బయటకి రాకూడదని ఎమ్మెల్యే సూచించారు, వడదెబ్బకు గురికాకుండా గొడుగు, క్యాప్ ధరించాలని, ఎక్కువగా నీళ్లు తాగాలని సూచించారు, కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, జగన్, సంజీవ్ యాదవ్, జిల్లెల్ల రాములు, గోరటి శ్రీను, చంద్రకాంత్ రెడ్డి, రవీందర్, రమ కాంత్ రెడ్డి, పాండురంగారెడ్డి, రేష్మ బేగం, గోపాల్, శేఖర్, సంతు యాదవ్, సైదులు యాదవ్, పడకండి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** భూ భారతి చట్టంతో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుంది అని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులో మహబూబ్ నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెచ్చిన ధరణి చట్టంతో రైతులు అనేక ఇబ్బందులు అనుభవించారని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంతో రైతుల సమస్యల పరిష్కారానికి సులభతరం అవుతుందని తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుంది అని,రుణమాఫీ తో పాటు,రైతు భరోసాను అందించి రైతుల పక్షాన నిలిచిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు.మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ ఆధార కార్డు తరహాలో రైతులకు భూదార్ కార్డును అందజేస్తామని, భూభారతి చట్టం ద్వారా రైతులు దరఖాస్తు చేసుకున్న 30 రోజులలో భూ సమస్యల పరిష్కారం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ విజయేంద్ర బోయి, అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు,ఆర్డిఓ నవీన్, ఎమ్మార్వో నాగలక్ష్మి,ఎంపీడీవో దేవన్న, డిప్యూటీ ఎమ్మార్వో మాధవి, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,అనంత లక్ష్మారెడ్డి, పుల్లారెడ్డి,ఆశన్న, చిన్నయ్య,కొట్య నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21, 22న భవన నిర్మాణ కార్మిక రాష్ట్ర మహాసభల పోస్టర్లు విడుదల



**మక్తల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వము కార్మికుల వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా మార్చడం సరైన విధానం కాదని భవనిర్మాణ కార్మిక సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు టీ నర్సింహులు అన్నారు. పట్టణ కేంద్రంలో యాదవ నగర్ కూలీల అడ్డ దగ్గర తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘము నాలుగవ మహాసభలకు సంబంధించి ఈనెల 21, 22 న రంగారెడ్డి జిల్లా శంషాబాద్లో జరిగే రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. అనంతరం నరసింహులు మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని భవనిర్మాణ కార్మికుల బోర్డులో దళారుల బెడదను అరికట్టాలని భోగస్కార్డులు వేరువేయాలని తంబు సిస్టం తీసేసి మాన్యువల్ విధానాన్ని అమలు చేయాలని భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో టెస్టుల పేరుతో వివిధ రకాల పేర్లతో ఉన్న డబ్బులను కాజేసిన దళారులపై చర్యలు తీసుకోవాలి వీటిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ పెంచాలని ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలి మ్యారేజ్ గిఫ్ట్ లక్ష రూపాయలు డెలివరీ బెనిఫిట్ 60 వేల రూపాయలు ఇవ్వాలని ప్రస్తుతము ఇస్తున్నటువంటి బెనిఫిట్స్ పెంచాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు నరసింహులు అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జరిగే భవనిర్మాణ కార్మిక సంఘము భవిష్యత్తు కార్య చరణ రూపొందించేందుకు ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు ప్రణాళిక రూపం రూపొందించడం జరుగుతుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని వారు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో భవనిర్మాణ కార్మికులు ఈసరి రమేష్, కావలి వెంకటేష్, కావలి అంజి, ఈసరి వెంకటి, రామచందర్, గుంతలి రాజు, శీను పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాణానికి పాఠశాలలే మూలాధారం : మండల విద్యాధికారి పి.మురళీకృష్ణ




**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** సమ సమాజ నిర్మాణానికి పాఠశాలలే మూలదారం అని మండల విద్యాధికారి ఈ మురళీకృష్ణ అన్నారు శనివారం మండలంలోని లాల్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన పర్దిపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుదల లో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ పిలుపుమేరకు ప్రభుత్వ పాఠశాలల సందర్శన(స్కూల్ ట్వినింగ్) కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి పి మురళీకృష్ణ సూచనలతో చిన్న చింతకుంట మండలంలో పర్దీపూర్ ప్రాథమికోన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయులు నేపాల్ ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లాల్ కోటను సందర్శించారు. విద్యార్థులకు లాల్కోట పాఠశాలలో గల సౌకర్యాల గురించి పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు మురళి కృష్ణ వివరించారు. విద్యార్థులు ఇక్కడ ఉన్న ఆకర్షణీయమైన తరగతి గదులు, సైన్స్ ల్యాబ్, గణిత ప్రయోగశాల, చక్కని ఆటస్థలము, న్యూట్రి గార్డెన్, నిఘా కెమెరాలు, విశాలమైన భోజన గది, ఇండోర్ ,ఔట్డోర్ ఆటలు గ్రంథాలయము మొదలగు సౌకర్యాలు చాలా బాగున్నాయని ఇలా అభివృద్ధి పరిచిన ఈ పాఠశాలలో రాబోయే విద్యా సంవత్సరంలో మంచి సౌకర్యాలు గల లాల్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో చదువు కోవడంకుంటామని ప్రధానోపాధ్యాయులు పి మురళి కృష్ణ తెలిపారు. నెల్లికొండి మరియు దమగ్నాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వడ్డెమాన్ పాఠశాలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని, సామాజిక స్పృహ బాధ్యత గల పౌరులుగా ఎదుగుతారని, ఈ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించబడ్డాయని, విద్యార్థుల సర్వతో ముఖా అభివృద్ధికై చక్కగా పనిచేసే ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని మండల విద్యాధికారి పి.మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గంగయ్య, సి. నరేందర్, మరియు రాజశేఖర్ , శ్రీనివాసులు శివకుమార్, రాఘవేందర్ ఈశ్వరయ్య పద్మజ, సుజాతమ్మ, జయలక్ష్మి ఫాతిమా సుమన సావిత్రి మరియు సిఆర్పి విజయ్ సింహ పర్దిపూర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## హిందువులపై దాడులకు పాల్పడితే సహించేది లేదు : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హిందువులపై దాడులకు పాల్పడితే సహించేది లేదని విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాంబాబు అన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు చట్టాన్ని తొలగించాలని హిందువులపై దాడులకు పాల్పడుతూ హిందూ దేవాలయాల ను, వ్యాపారస్తులను హిందూ సంస్థలను ధ్వంసం చేసే కుట్ర చేస్తున్నారని ఈ దురాగతాన్ని దేశవ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారతదేశం హిందూ దేశమని ఈ దేశంలో హిందువులు స్వేచ్ఛగా ప్రాణవాయువును పీల్చుకునే హక్కు ఉందన్నారు. వెంటనే పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి హింసకాండ జరగకుండా అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. హిందువుల జోలికి వస్తే ఎవరికి కూడా పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. చౌక్ బజార్ నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీని చేపట్టి అనంతరం కలెక్టరేట్లో ఏవో జయసుధ కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో డా. మధన్ మోహన్ రెడ్డి, కన్న శివకుమార్, మురళి బట్టడ్, అమ్మపల్లి చెన్నారెడ్డి, కడుదాస్ ప్రవీణ్, వడ్ల శ్రావణ్, క్యాతన్ రఘు, రామకృష్ణ, రాఘవేంద్ర, అవుటి భరత్, జ్యోతి, నిర్మల, వందన, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా చెక్కు అందజేత



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతా కలిగిన మదనాగుల రాజు గత సంవత్సరం జూలైలో గుండెపోటుతో మరణించడం జరిగింది ప్రధానమంత్రి జీవన జ్యోతి ఇన్సూరెన్స్ కలిగి ఉండడం వల్ల రెండు లక్షల మంజూరు అయ్యాయని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ క్రాంతి కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా కలిగిన ప్రతి వ్యక్తి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. 436 రూపాయలు ప్రధానమంత్రి జీవనజ్యోతి, 20 రూపాయలు ప్రధానమంత్రి జీవన సురక్ష ఇన్సూరెన్స్ చేయించుకోవడం వల్ల సహజ మరణం పొందితే 2 లక్షలు, ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షలు మొత్తం నాలుగు లక్షల రూపాయలు పొందవచ్చుని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కే శ్రీనివాస్ ఏం కృష్ణా నాయక్ బ్యాంకు మిత్ర సిబ్బంది బి చంద్రకళ పరమేష్ మరియు తిప్పర్తి జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఇకపై భూ భారతి చట్టంతో ప్రతి సమస్య పరిష్కారం : ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** గత పదేళ్ళుగా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో కలిపామని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి చట్టంతో రైతులకు ఉన్న భూ సమస్యలను గ్రామీణ స్థాయిలోనే పరిష్కరించుకో వచ్చున ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు తూడి పేర్కొన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఎంపీ డా.మల్లురవి, ఆధ్వర్యంలో నిర్వహించిన భూభారతి అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని మాట్లాడారు.భూ భారతి చట్టంతో గ్రామాల్లో నెలకొన్న ప్రతిభూ సమస్యను పరిష్కరించుకోవచ్చునని సమస్యలున్న ప్రతి రైతు స్థానికంగా ఉండే తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు .కార్యక్రమంలో ఏమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సెక్రెటరీ సంపత్ కుమార్గ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ రెవెన్యూ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## షాదీముబారక్,కళ్యాణలక్ష్మీ పథకం ఆడబిడ్డలకు వరం

### - మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** షాదీముబారక్,కళ్యాణలక్ష్మీ పథకం ఆడబిడ్డలకు వరం లాంటిదని కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్ అన్నారు. షాదీముబారక్ పథకం ద్వారా కల్వకుర్తి మున్సిపాలిటీలోని 17వ వార్డుకు చెందిన రజియా బేగంకు మంజూరైన చెక్కును శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తో కలిసి లబ్ధిరాలికు అందజేశారు. ఈ సందర్భంగా ఏజాస్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు షాధీముబారక్, కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థికంగా చేయూతనిస్తుందని సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇబ్రహీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రేష్మబేగం,తదితరులు ఉన్నారు.

# భూ భారతి చట్టం దేశానికి రోల్ మోడల్

**- ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి న్యాయం చేస్తాం**

**- రైతులకు మేలు చేసేందుకు భూ భారతి ఉపయోగకరం తీసుకొచ్చి సామాన్య రైతులకు ప్రభుత్వం మేలు చేస్తుంది**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**





**ధరూర్ మేజర్ న్యూస్** ధరూర్ మండల కేంద్రంలో భూభారతి 2025 చట్టం రైతులకు భద్రత కల్పిస్తుందని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని మంత్రి తెలిపారు. భూభారతి చట్టం గురించి ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించేందుకు గాను ధరూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో ధరణి వల్ల ఎంత ఇబ్బంది కలిగిందో రైతులకు తెలుసని దానిని దృష్టిలో ఉంచుకొని భూభారతి కొత్త చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో నాలుగు పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసి భూభారత చట్టం అవగాహన కల్పించి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నమని తెలిపారు. సాదా బైనామాలతో పాటు ఇతర ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తామని తెలిపారు. పేర్లు, సర్వే నంబర్లు, ఎకరాలు తప్పు పడిన గతంలో కార్యాలయాలు చుట్టూ తిరిగిన పనులు కాలేదని ప్రస్తుతం చట్టం ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు. ఒక రూపాయి చెల్లించకుండా రైతులు నేరుగా తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. మే 1 నుండి ప్రతి రెవెన్యూ గ్రామాలకు అధికారులు వచ్చి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తారని తెలిపారు. ఈ చట్టంతో పాటు అవసరమైన సవరణలు చేయడానికి అవగాహన సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. ఆధార్ కార్డు లాగా భూదార్ కార్డులను ఇస్తామని మంత్రి తెలిపారు. 26 వేల సాదా బనామ దరఖాస్తులు పరిష్కరిస్తామని అన్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వ, అటవీ, ప్రైవేట్ భూములకు గుర్తింపు తెచ్చి భద్రపరుస్తామని తెలిపారు. అధికారులు మొక్కుబడిగా సమావేశాలు నిర్వహించరాదని హెచ్చరించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులు ఈ చట్టాన్ని ఉపయోగించుకుని భూమి భద్రత కల్పించుకోవాలని అన్నారు. జిల్లాలో జూరాల ప్రాజెక్టు కింద ఆర్ఎన్ఆర్ పరిధిలో ఇల్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. గతంలో ధరణి వల్ల అనేక మంది రైతులు కష్టపడ్డారని కార్యాలయాల చుట్టూ తిరిగినా వారి పనులు కాలేదు అన్నారు. భూభారతి చట్టం వల్ల ప్రతి రైతుకు భద్రత కలుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్నామని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేసిందని అన్నారు. మహిళల అభివృద్ధి కొరకు పెట్రోల్ బంకులు రైస్ మిల్లులు గోదాముల నిర్వహణకు చర్యలు తీసుకున్నామని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు 3500 ఇచ్చారని ఇంకా 1000 అదనంగా పెంచాలని కోరారు. పదవి శాశ్వతం కాదని అభివృద్ధి శాశ్వతమని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా ప్రతి రైతుకు మేలు జరుగుతుందని అన్నారు. గతంలో భూ సమస్య పరిష్కారానికి సివిల్ సమస్యలు ఉండేవని అలా కాకుండా నేరుగా తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ ద్వారా భూములను సమస్య పరిష్కరించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఎకరాకు భూమికి భూదాన్ కార్డులు ఇస్తామని అన్నారు. సెక్షన్ 4 5 6 7 8 ద్వారా ఆర్వోఆర్ అప్లై చేసుకున్న వారికి పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. ఈ చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ జరుగుతాయని అన్నారు. సాదా బైనామాల రిజిస్ట్రేషన్లు ఈ చట్టం ద్వారా చేయవచ్చని తెలిపారు. వారసత్వం సక్సేషన్ సెక్షన్ 8లో కోర్టు లోక్ అదాలత్ సమస్యల నుండి ఈ చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి భూ సమస్యలు పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హన్మంతు, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ భూపాల్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లి గ్రామంలో ఉచిత కంటి పొర చికిత్స శిబిరం ప్రారంభం






**వంగూరు మేజర్ న్యూస్.** మండలం లోని కొండారెడ్డిపల్లి గ్రామంలో శంకర నేత్రాలయ (%వీజూఖ%) హైదరాబాద్ ప్రెసిడెంట్ బాల రెడ్డి ఇందుర్తి వారి సౌజన్యంతో సీఎం రేవంత్ రెడ్డి తల్లిదండ్రులు కీ.శే. రామచంద్రమ్మ కీ.శే. ఎనుముల నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని శనివారం రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి సీఎం సోదరుడు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎనుముల కృష్ణారెడ్డి తో కలిసి ప్రారంభించారు. కెవిఎన్‌రెడ్డి మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. శంకర నేత్రాలయ హైదరాబాద్ వారి సేవలను ప్రశంసిస్తూ కొనియాడారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి కుటుంబీకులు ఎంతోమందికి ఆదర్శంగా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఎనుముల కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమవంతుగా సామాజిక సేవ చేయనున్నట్లుగా తెలిపారు. పేదల ఆరోగ్య పరిరక్షణకై మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శంకర నేత్రాలయ నిర్వాహకులు రాజు మాట్లాడుతూ కంటి సమస్యలతో శిబిరానికి వచ్చిన వారికి నేటి నుండి 25వ తేదీ వరకు కంటి పొర పరీక్షలు నిర్వహిస్తారని కంటి ఆపరేషన్ కావలసిన వారికి 22వ తేదీ నుండి 26వ తేదీ వరకు శిబిరంలోనే నిర్వహిస్తారని తెలిపారు. ఆపరేషన్ చేసిన వారికి %×ూా% లెన్స్ కంటి అద్దాలు మందులు ఉచితంగా ఇవ్వబడతాయని తెలిపారు. శిబిరానికి పరిసర ప్రాంతాల నుంచి కంటి సమస్యలతో విచ్చేసిన వారికి పరీక్ష నిర్వహించి కావలసినఅద్దాలు మందులను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పి కృష్ణారెడ్డి లాలూ యాదవ్ వేమారెడ్డి రాజశేఖర్ రెడ్డి బొజ్జ కృష్ణారెడ్డి ముత్యాల రెడ్డి అనిల్ వెంకటయ్య యాదవ్ విష్ణువర్ధన్ రెడ్డి చందు యాదవ్ డాక్టర్ల బృందం పాల్గొన్నారు.

## బోరు మోటారు తీయబోయి యువకుడు మృతి



**అమరచింత, మేజర్ న్యూస్:** వ్యవసాయ బావిలో బోరు మోటర్ ను తీయబోయి ప్రమాదవశాత్తు నీటిలో యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం అమరచింత మున్సిపాలిటీలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం అమరచింత పట్టణానికి చెందిన మారెడ్డి గోపాల్ రెడ్డి రైతు వ్యవసాయ బావిలో ఉన్న మోటారును తీయడానికి గుడిసె శ్రీను (28) శనివారం వెళ్లినట్లు తెలిపారు. బావి నీటిలో ఉన్న బోరును బయటకు తీయడానికి తీవ్ర ప్రయత్నం చేసి ఆ బోరుతోపాటు నీటిలో ఆ యువకుడు పూర్తిగా మునిగిపోయి మృతి చెందినట్లు తెలిపారు. ఆరోజు సాయంత్రం కుటుంబ సభ్యులు, ప్రజలు వెళ్లి మృతిని బయటకు తీసినట్లు తెలిపారు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

## ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగను పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని అన్ని సంఘాల పాస్టర్లు నాయకుల ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో యేసు జన్మించారని, అందరిని సమానంగా చూడాలని ప్రేమ, కరుణ, భావాలతో మెలగాలని సేవ తో ఉండాలని చెప్పిన కరుణామయుడు అని అన్నారు. క్రైస్తవులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు, మహబూబ్ గర్ చౌరస్తా నుండి ఈ రన్ ఫర్ జీసస్ హైదరాబాద్ చౌరస్తా, కూరగాయల మార్కెట్, బస్టాండ్ నుంచి ఎంబి చర్చి వరకు సాగింది. పలువురు పాస్టర్లు మాట్లాడుతూ మానవాళి పాప విమోచనానికి ఏసుక్రీస్తు తన ప్రాణాలను సిలువలో అర్పించిన రోజును గుడ్ ఫ్రైడే గా తిరిగి మూడో రోజు ఆదివారం సమాధిలో నుండి లేచిన రోజు ఈస్టర్ గా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టర్ రెవరెండ్ జేబీ రాజు, పాస్టర్ స్ యోహాను, ఆనంద్ కుమార్, యేసయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాగూర్ బాలాజీ, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ యాదవ్, సురేందర్ రెడ్డి, శేఖర్, సైదులు యాదవ్, క్రైస్తవ నాయకులు గుమ్మకొండ రాజు, నేరటి రవి, నందు, జ్యోతి ప్రసాద్, శ్రీకాంత్, బొల్లే రాజు, ఏదుల ఆనంద్, చింటూ, ప్రేమ్ ప్రభాకర్, పలు సంఘాల పాస్టర్స్ క్రైస్తవ సోదరి సోదరులకు తదితరులు ఉన్నారు.

## బడి బాట ఉజ్వల భవిష్యత్తుకు బాట : ప్రధానోపాధ్యాయులు ఈరన్న అన్నారు.



**కృష్ణ మేజర్ న్యూస్ :** బడి బాట విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాట అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న అన్నారు. శనివారం మండలంలోని మురహరి దోడ్డి లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్వర్యంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బడీడు పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని కొరుతూ ఉపాధ్యాయులు గ్రామ పురవీధుల గుండా ఇంటింటికీ తిరుగుతూ పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత పాఠ్య పుస్తకాలు,యూనిఫాం, అల్పాహారం ,రాగిజావ, పౌష్టికాహారమైన మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. ముఖ్యంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక మౌలిక వసతులు కల్పించి, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నూతన విద్యా ప్రమాణాలతో విద్యను బోధిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన 5 సంవత్సరాల పిల్లలను గుర్తించి,వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బడిబయట విద్యార్థులను వచ్చే విద్యాసంవత్సరంలో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలోనే చేర్పించి పిల్లల భవిష్యత్ కు మంచి పునాది వెయ్యాలని తల్లితండ్రులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యం.ఆర్ అజయ్,కుమారి ఆకాంక్ష, అంగన్వాడీ టీచర్ జయంతి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సాయం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హరిజనవాడ కాలేజీ చెందిన బోడోల్ల గడ్డి చిన్నయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో స్పందించి మానవత దృక్పథంతో కర్రోల్ల స్వప్న భాస్కర్ స్పందించి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్ బోడోల్ల మన్యం యాప చెట్టు ఓంకార్ రాజశేఖర్ బోడోల్ల రాజు బోడోల్ల కొండయ్య తదితరులున్నారు.

# భూరం వీరయ్యను హత్య చేసిన వారి అరెస్టు చేసిన పోలీసులు

## - పక్కా ఆధారాలతో కోర్టులో హాజరు పరుస్తాం - జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల అచ్చంపేట హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న నడింపల్లి గ్రామ సమీపంలో ఈ నెల 15న నడింపల్లి గ్రామానికి చెందిన భోరం వీరయ్య తన కుమారుడితో ద్విచక్ర వాహనంపై నడింపల్లి గ్రామానికి వస్తున్న సమయంలో గ్రామ సమీపంలో ముగ్గురు వ్యక్తులు కలిసి గో డ్డలతో దారుణంగా హత్య చేశారని జిల్లా అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ తెలిపారు. శనివారం నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పోలీస్ స్టేషన్ లో డి.ఎస్.పి శ్రీనివాస్ సిఐ రవీందర్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దాడి ఘటనలో భూరం వీరయ్య అక్కడికక్కడే మృతి చెందగా ఆయన పెద్ద కుమారుడు తప్పించుకుని బయటపడ్డాడని అట్టి కేసులో డి.ఎస్.పి మరియు సీఐ కేసు చేదించారని ముగ్గురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. హత్య చేసిన సుగుర్ మహేష్, పందిరి శివ, ఎడ్ల మహేష్ లపై కేసు నమోదు చేయడం జరిగిందని గతంలో నేరచరిత్ర ఉందని వారు ఉపయోగించిన కారు పల్సర్ ద్విచక్ర వాహనం గొడ్డలి సుత్తి లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ప్రధాన కారణం గత నెల 10న దూరం వీరయ్య కుమారుడు పరమేష్ మహేష్ భార్యను బలవంతంగా తీసుకొని ఆంధ్రలోని గుంటూరు ప్రాంతంలో నివాసం ఉంటున్నందుకు తన భార్య ఫోటోలను స్టేటస్ లో పెట్టుకోవడంతో కోపం పెంచుకొని అతని తండ్రి భూ రం వీరయ్యను టార్గెట్ గా ఎంచుకొని పై దాడి చేసి హత్య చేయడం జరిగిందన్నారు. అతి త్వరలో కేసును చేదించినందుకు డిఎస్పి శ్రీనివాసులు సిఐ రవీందర్ ను అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ అభినందించారు. పక్క ఆధారాలతో నిందితులను కోర్టులో హాజరు పరుస్తామన్నారు. నిందితులకు కఠిన శిక్ష పడే విధంగా చార్జిషీట్ తయారు చేయనున్నామన్నారు. చిన్న చిన్న విషయాలకు ప్రజలు గొడవలకు దిగకుండా సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు.

# పేద రైతుల సమస్య తీర్చడానికి భూ భారతి చట్టం : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్:** భూ భారతి చట్టంతో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుంది అని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. మహమ్మదాబాద్ మండలం నంచర్ల గేట్ ఆడిటోరియం లో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులో మహబూబ్ నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెచ్చిన ధరణి చట్టంతో రైతులు అనేక ఇబ్బందులు అనుభవించారని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టంతో రైతుల సమస్యల పరిష్కారానికి సులభతరం అవుతుందని తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ ఆధార కార్డు తరహాలో రైతులకు భూదార్ కార్డును అందజేస్తామని, భూభారతి చట్టం ద్వారా రైతులు దరఖాస్తు చేసుకున్న 30 రోజులలో భూ సమస్యల పరిష్కారం చేస్తామని తెలిపారు. కలెక్టర్ విజయేంద్ర బోయి, అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు,ఆర్డిఓ నవీన్, ఎమ్మార్వో తిరుపతయ్య ,ఎంపీడీవో దేవన్న, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడ కే ఎమ్ నారాయణ , పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ శాంతి బాయ్ , రాధారెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి. టిపిసిసి ఆర్గనైజర్ సెక్రటరీ ఈ రాములు. బీసీ సెల్ అధ్యక్షుడు ముకుందం. విష్ణువర్ధన్ రెడ్డి. అజయ్ నాయక్. రైతులు పాల్గొన్నారు.

# మంత్రి, ఎంపీకి ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే బండ్లకృష్ణ మోహన్ రెడ్డి





**ధరూర్ మేజర్ న్యూస్ :** గద్వాల నియోజకవర్గం లో ధరూర్ మండలం కేంద్రంలో తెలంగాణ భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణం రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. మంత్రికి ఎంపీకి ఎమ్మెల్యే శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.గద్వాల మండలం పరిధిలోని గోనుపాడు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ మల్లు రవి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. గద్వాల మండలం గోనుపాడు గ్రామం నందు మాజీ సర్పంచి మజీద్, యువ నాయకులు అజయ్ ఆధ్వర్యంలో గద్వాల మండలం నాయకులు కలిసి మంత్రికి ఎంపీకి ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు. గద్వాల నుండి ధరూర్ మండల కేంద్రం వరకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాన్వాయి తో సభా ప్రాంగణానికి చేరుకోవడం జరిగింది.కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి, ఎంపీకి ఘనస్వాగతం పలికిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య



**ధరూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి మొట్టమొదటి సారిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవికు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్చాం ఇచ్చి, శాలువా కప్పి స్వాగతం పలికారు.పీజేపి క్యాంప్ లో వున్నా హెలిపాడ్ వద్ద జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ఎంపీ మల్లు రవి తో స్థానిక పార్టీ సమస్యల పై వివరిస్తున్న దృశ్యం.

## భూభారతి చట్టంపై అవగాహన సదస్సు : పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం డాక్టర్ పర్ణిక రెడ్డి పాల్గొన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో నిరుపేదలకు ఎంతో మేలు పారదర్శక సేవలు అందుతాయని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే చిట్టెం డాక్టర్ పర్ణిక రెడ్డి అన్నారు. ఈ కొత్త చట్టాన్ని అంబేద్కర్ జయంతి రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారన్నారు.పాత చట్టానికి కొత్తగా ప్రవేశపెట్టిన చట్టంలో ఏఏ అంశాలు ఉన్నాయనేది ప్రజలకు వివరించేలా రెవెన్యూ యంత్రాంగం నిర్వహిస్తుంది. భూమి హక్కులు ఎవరికి ఉన్నాయనేది రికార్డు ఆఫ్ రైట్స్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. రైతులు మాట్లాడుతూ ధరణిలో చాలామంది రైతుల భూముల ఒకరిపై ఒకరికి మార్పిడి జరిగిందన్నారు. సజీవంగా ఉన్న వ్యక్తిని మరణించాడని మా పేద భూమిని వంట చేసుకోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి, మార్కెటింగ్ డైరెక్టర్ వినుతమ్మ రాజారెడ్డి, తాసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో కొండన్న, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు రైతులు. కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, వీరన్న, హరీష్ కుమార్, రామకృష్ణారెడ్డి, పోలమణి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు, శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, గురుకుంట, ఇప్పటూర్,కాకర్ల పహాడ్, కామారం, కారుకొండ, కొండాపూర్, లోకిరేవు, నవాబుపేట్, పోమాల, రుద్రారం, సిద్దోటం గ్రామాలకు చెందిన 24కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను,మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి,మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,తహసిల్దార్ శ్రీనివాసులు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ తులసి రామ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భూపాల్ రెడ్డి,డిటి సువర్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మండల కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు నీలకంఠ,ఎండి మహేక్,మైనుద్దీన్,కూచూర్ సురేష్,నవాజ్ రెడ్డి,బక్క బాలయ్య,మాజీ ఎంపిటిసి నరసింహులు,తిమ్మాయపల్లి రాములు,చిర్ర సత్యం,దేవని ఆనంద్,ఎరుకలి రాము ,పోమాల నరేష్,అమరేశ్వర్,మాధవులు,నరసింహులు, మచ్చేందర్, రాజు, తహసిల్దార్ కార్యాలయ ఆర్ఐలు కిరణ్ కుమార్,గాయత్రి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామస్వామి జాతర ఉత్సవాలకు 50000 విరాళాం అందజేసిన జిల్లెల్ల ఆదిత్య రెడ్డి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ని శ్రీ శ్రీ కోదండ రామస్వామి ఉత్సవాలను పురస్కరించుకొని ఏఐపి సిహెచ్ జి ఆదిత్య రెడ్డి 50 వేల రూపాయలు విరాళంగా జాతర కమిటీ సభ్యులకు అందజేశారు జాతర ఉత్సవాల సమయంలో కొన్ని అనివార్య కారణాల వల్ల రాలేకపోయానని జాతర కమిటీ సభ్యులకు తెలిపారు విరాళాలు తన అనుచరులైన మాజీ ఎంపిటిసి శేఖర్ నాగన్న గౌడ్ వెంకట యాదవ్ లక్ష్మణ్ ల ద్వారా పంపించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శివన్న పార్థసారథి గాజుల సుధాకర్ కాశీనాథ్ కొంకి రమేష్ వెంకటయ్య కొంకలి మల్లేష్ ధన్వాద నాగరాజు కొంకలి ఆంజనేయులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హరిజనవాడ కాలనీకి చెందిన బోడొల్ల గడ్డి చిన్నయ్య (63) అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే మెగా రెడ్డి అభయ హస్తం ద్వారా ఆ కుటుంబానికి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు మంగ దొడ్డి నాగ శేషు యాదవ్ మేస్త్రి బాలయ్య కేతపల్లి వెంకటయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ కర్రోళ్ల శ్రీరాములు శాంతయ్య కొంకలి కృష్ణయ్య కవెల రాములు నాగరాజు శ్రీశైలం కర్రల బాలరాజు గుపని శంకరయ్య కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో లక్ష్మారెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** సింగమ్మగూడ తాండలో మాజీ సర్పంచ్ సభావట్ నరసింహ నాయక్ కుమారుడు వివాహ వేడుకల్లో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి,డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి,యువనేత అభిమన్యు రెడ్డి,మాజీ జెడ్పిటిసి మోహన్ నాయక్,మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్ తదితరులు ఆశీర్వదించారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి : ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్



**లింగాల, మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. సామాజిక కార్యకర్త రాజమన్నమ్మ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నూకల శంకర్ బాబు ఆధ్వర్యంలో యువకులు శనివారం లింగాల ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు గౌడ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ సామాజిక సేవలో యువత ముందుండాలని అన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేసినప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయని అన్నారు. శాంతి భద్రతలను కాపాడడంలో నిమగ్నమై ఉన్న పోలీసులకు ఏ విధంగా సహకరించాలో వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు గాని దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. నేరస్తులను పట్టుకునేందుకు ఎంతో ఉపయోగపడే సీసీ కెమెరాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. నేరాలు అదుపు చేసేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని పోలీసులు ప్రజలకు రక్షణ కవచంలా పనిచేయడమే ప్రధాన ధ్యేయ మన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త డాక్టర్ నూకల శంకర్ బాబు,వెంకట్, రవి, సలేశ్వరం, బాలస్వామి, మధు, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోదాముల దగ్గర వడ్ల కొనుగోలు కేంద్రం వెంటనే ఏర్పాటు చేయాలి

### తెలంగాణ ఉద్యమ నాయకుడు రుద్రసంద్రం రామలింగం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రుద్రసముద్రం గ్రామ సమీపంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కొరకు పెద్ద పెద్ద గోదంలను నిర్మాణం చేయడం జరిగింది. అని వెంటనే రైతుల అవసరాల నిమిత్తం కొరకు అక్కడ వడ్లు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అక్కడ ఒక కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని ఆ గోదాంల చుట్టుపక్కల గ్రామాలైనటువంటి భూత్పూర్,కర్ని, ఖానాపూర్, రుద్ర సముద్రం, కాట్రేపల్లి గ్రామాల రైతులకు చాలా ఇబ్బంది ఉంది కావున ప్రభుత్వము గమనించి వెంటనే అక్కడ కొనుగోలు సెంటర్ ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమ నాయకుడు రుద్రసముద్రం రామలింగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భగవద్గీత నాట్య శాస్త్రానికి యునెస్కో గుర్తింపు గర్వకారణం బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** భగవద్గీత భరతముని నాట్య శాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్ లోస్థానం దక్కడం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి భారతీయునికి గర్వకారణమని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.మన ఘనమైన సంస్కృతి విజ్ఞానానికి అంతర్జాతీయ గుర్తింపు లభించిడం ఆనందంగా ఉందని అన్నారు.భగవద్గీత నాట్య శాస్త్రం శతాబ్దాల పాటు మన నాగరికత మరింత అభివృద్ధి చెందడానికి దోహదపడ్డాయి అని అన్నారు. అంతే కాకుండా ప్రపంచాన్ని సైతం ప్రభావితం చేస్తున్నాయని అన్నారు.భారత దేశ నాగరికత వారసత్వానికి ఇది చారిత్రాత్మక క్షణం అని అన్నారు.

## ఆర్థిక సాయం అందజేత.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన నాగనూల్ శివమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మేరెడ్డి విజేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు, అనంతరం మృతురాలి భర్త వెంకటయ్య కు 2వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో వెంకటయ్య గౌడ్, రామస్వామి, మొగులాల్, ఈశ్వర్, మస్తాన్, సురేష్, బాలయ్య తదితరులు ఉన్నారు.

## జిల్లా జడ్జికి పోలీసు అధికారుల వీడ్కోలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మహబూబాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా శనివారం పోలీసు అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి నల్లపు లింగయ్య, సిఐ శివ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఈ ఎస్సై కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు ఇవ్వాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. అజయ్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని సింగంపేట గ్రామంలో ఉపాధి పనులను చేస్తున్న కార్మికుల సమస్యలపై అజయ్ మాట్లాడుతూ ఉపాధి పనుల చేస్తున్న ప్రదేశాలలో కూలీలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను కూలీలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గత 12 వారాలుగా కూలీలకు చేసిన పనులకు డబ్బులు ఇవ్వడంలేదని ఆయన తెలిపారు. ప్రభుత్వ అధికారు లు స్పందించి కూలీలకు పెండింగ్ బిల్లులను ఇవ్వాలని ఆయన కోరారు. ఉపాధి హామీ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ఉపాధి పనులను పరిశీలించాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూములు లేని జాబు కార్డు కలిగిన కుటుంబాల అందరికీ పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. ఏడాదిలో కనీసం 20 రోజులు పని చేయాలని నిబంధనను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధిలో కొలతల పద్ధతి రద్దుచేసి రోజుకూలి 600 రూపాయల ప్రకారం ఇవ్వాలని, అలాగే ఏడాదిలో 200 రోజులు పని దినాలు కూలీలకు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శంకర్, శ్రీనివాసులు, ఆనంద్, ఆంజనేయులు, జయమ్మ, అనంతమ్మ, భూషణం, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో ప్రతిభా కనబరిచిన విద్యార్థికి సన్మానం



**అమరచింత, మేజర్ న్యూస్:** జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ప్రతిభా కనబరిచిన అమరచింత విద్యార్థి మహమ్మద్ అదిబ్ కు శనివారం పలువురు అభినందించి సన్మానించారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 85.72 జాతీయస్థాయి లో పర్సంటేజ్ మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నాడు. జేఈఈ మెయిన్స్ లో క్వాలిఫై అయినా అదిబ్ ఆల్ ఇండియా లెవెల్ లో నిర్వహించే ఐఐటి, ట్రిబుల్ ఐటి కొరకు నిర్వహించే అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించాడు, అదిబ్ ఎంపిక పట్ల గ్రామానికి చెందిన తిరుమల సత్యనారాయణ, న్యాయవాది విజయకుమార్, రవికుమార్, శ్రీకాంత్, కుబేర స్వామి, బాల్ రాజ్ , చిన్న కురుమన్న విజయ్ తదితరులు ఉన్నారు.

## పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు ప్రభుత్వం అండ
### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులతో కలిసి కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు, కల్వకుర్తి పట్టణం, మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు 61, చారగొండ మండలం లోని గ్రామాల లబ్ధిదారులకు 11 చెక్కులను అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సంజీవ్ యాదవ్, జిల్లెల్ల రాములు, గోరటి శ్రీను, ఎజాస్, రేష్మ బేగం, చంద్రకాంత్ రెడ్డి, రవీందర్, రమ కాంత్ రెడ్డి, గోపాల్, హనుమ నాయక్, శేఖర్, సంతు యాదవ్, రామకృష్ణ, పాండురంగారెడ్డి, సైదులు యాదవ్, పడకండి వెంకటేష్, దున్న సురేష్, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ధరూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లాలో ధరూర్ మండలంలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబా పూలే డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో విద్యనభ్యసించడానికి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ బంగి హుస్సేనప్ప తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రవేశ పరీక్ష లేకుండానే బి.ఎస్సీ (యం.పి.సి., (యం.పి.సి.యస్.,) యం.యస్.సి.యస్., యం. యస్.డి.యస్., యం.బి.జెడ్.జి.), బి.కాం. (సి.ఏ.), బి.బి. ఏ., బి. ఏ (ఈ.పీ.పీ.) ల లో నేరుగా ప్రవేశాలు కల్పించేందుకు గ్రూప్ అందుబాటులోకి వచ్చింది. 2025లో ఇంటర్ పూర్తి చేసిన వారు 40% ఉత్తీర్ణత కలిగి ఉండాలి మరియు ఆన్లైన్లో www.mjpwreis.telangana.gov.in., tgrdccet.cgg.gov.in/TGRDCWEB వెబ్సైట్ ద్వారా అప్లై చేసుకోవాలి. బి.సి. గురుకులాల్లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని, ఇంటర్ కాలేజీ ప్రిన్సిపాల్కి అప్లికేషన్ ఇస్తే సరిపోతుందని చెప్పారు. మరిన్ని వివరాలకోసం 8317549426, 7901291695, 9133501148 నెంబర్లను సంప్రదించగలరు.

## సరిహద్దుల్లో చెక్ పోస్టుల ఏర్పాటు : డిఎస్పీ నల్లపు లింగయ్య




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** రబీ సీజన్లో వరి కొనుగోళ్లలో పోరుగు రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రానికి వరి ధాన్యం రాకుండా నివారించేందుకు నారాయణపేట జిల్లా పరిధిలోనీ రాష్ట్ర సరిహద్దుల్లో మొత్తం 6 బోర్డర్ చెక్పోస్టను ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు.నారాయణపేట మండలం జలాల్పూర్ వద్ద,డామరిగిద్ద మండలం కాన్కుర్తి ,కృష్ణ మండలం చేగుంట,కృష్ణ బ్రిడ్జి ,ఉత్కూర్ మండలంసమస్తాపూర్, మాగానూర్ మండలం ఉజ్జెల్లి వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ బోర్డర్ చెక్పోస్ట్ లో పోలీస్ అధికారులతో పాటు, రెవెన్యూ అధికారులు ఉండి పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుండి వరి ధాన్యం రాకుండా చూడాలని, వాహనాల వే బిల్లులను తనిఖీ చేయాలని సూచించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఉంటే చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెక్పోస్ట్ దగ్గర వచ్చి పోయే ప్రతి ఒక్క వాహనాల నంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. వ్యాపారస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, చెక్పోస్టుల వద్దనే కాకుండా బోర్డర్ గ్రామాల నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఉన్న ఈ ఎస్సై లు నిరంతరం చెక్ పోస్ట్ ల పై నిఘా ఉంచాలని చెక్ పోస్ట్ లో వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసు రెవెన్యూ అధికారులను నిరంతరం తనిఖీ చేస్తూ అప్రమత్తంగా ఉండేలా చూడాలని తెలిపారు.

## 21 నాటి ప్రజావాణి రద్దు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లాలో భూ భారతి కార్యక్రమలు జరుగుతున్నందున సోమవారం 21 న నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రైతులకు, ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు గ్రహించి కార్యాలయానికి ఎవరు రావద్దని సూచించారు.

# త్యాగాలు చేసే పార్టీ గాంధీ కుటుంబం

- తెలంగాణను అప్పుల పాలు చేసింది కేసీఆరే
- కులాల మధ్య చిచ్చుపెట్టే బిజెపిని నమ్మొద్దు
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి








**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాజ్యాంగం పరిరక్షణకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేసి, గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్దామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ తండాలో కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తండాలో కలియ తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నారు, నూతన హనుమాన్ దేవాలయం వద్ద కొబ్బరికాయ కొట్టారు, అంగన్వాడి సెంటర్ ను సందర్శించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు, తండాలో అనారోగ్యానికి గురైన బాధితులను పరామర్శించారు, అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యులు, తాండవాసులు తాండాలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమం గురించి ఎమ్మెల్యే తాండవాసులకు అవగాహన కల్పించారు, అహింసా మార్గాన్ని ఎంచుకొని మహాత్ముడు స్వాతంత్రం తీసుకొచ్చారని గుర్తు చేశారు, పార్లమెంటులో బిజెపి నేత అమిత్ షా, భారత రాజ్యాంగం, అంబేద్కర్, రిజర్వేషన్ల గురించి అవహేళనంగా మాట్లాడడం సర్వ సమాజానికి సిగ్గుచేటు అన్నారు, మత రాజకీయాలతో కులాల మధ్య చిచ్చుపెట్టే పార్టీ బిజెపి పార్టీ అని మండిపడ్డారు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పర్యటించి ప్రజల బాధలను తెలుసుకున్న నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు, తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని దుయ్యబట్టారు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు, అదేవిధంగా తాండాలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, జయప్రకాష్ తండా నుండి భగత్ సింగ్ తండాకు బీటీ రోడ్డు, మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, మున్సిపాలిటీలోనే భగత్ సింగ్ తండాను ఆదర్శ తండాగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు, అదేవిధంగా తక్షణమే మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి త్రాగు నీటి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు, ఇప్పటికే రెండు హైమాక్స్ లైట్లు ఆరు లక్షలతో ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు, జయప్రకాష్ నగర్ తండా నుండి భగత్ సింగ్ తండా వరకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామని వారం రోజుల్లో వీధిలైట్ల ను ఏర్పాటు చేస్తామన్నారు, అనంతరం బాలాజీ సింగ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తోనే మన హక్కులను మనం సాధించుకుంటున్నామన్నారు, రిజర్వేషన్లు లేకపోతే బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమాజంలో గుర్తింపే లేదన్నారు, ప్రతి ఒక్కరూ అంబేద్కర్, గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు, అనంతరం నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, జగన్, సంజీవ్ యాదవ్, జిల్లెల్ల రాములు, గోరటి శ్రీను, చంద్రకాంత్ రెడ్డి, రేష్మ బేగం, శంకర్ నాయక్, రవీందర్, రమ కాంత్ రెడ్డి, గోపాల్, హనుమ నాయక్, రాజు నాయక్, పాండురంగారెడ్డి, చందు నాయక్, దాస్య, నిరంజన్, మట్ట వెంకటయ్య గౌడ్, శేఖర్, సంతు యాదవ్, సైదులు యాదవ్, బిల్లా రాములు, పడకండి వెంకటేష్, దున్న సురేష్, తాండవాసులు తదితరులు ఉన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర : ఎమ్మెల్యే. జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు శనివారము మండల పరిధిలోని బండర్ పల్లి గ్రామంలో నీ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ఉపాధ్యాయురాలు పుష్పలత ఉద్యోగ పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉపాధ్యాయురాలని సన్మానించి ఉద్యోగ పదవి విరమణ పత్రమును అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బండర్ పల్లి గ్రామంలో ఉపాధ్యాయురాలుగా పనిచేసి విద్యార్థులు గ్రామస్తుల మన్ననలు పొందారని కొనియాడారు విద్యార్థుల మేధాశక్తిని పెంచే ది ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అని అన్నారు అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయురాలు ను ఆదర్శంగా తీసుకొవాలని ఉపాధ్యాయులకు సూచించారు పదవి విరమణ అనంతర శేష జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలన్నారు. విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వము పెద్దపీట వేస్తోందని ప్రభుత్వము విద్యను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసము ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి మురళి కృష్ణ. జిహెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు రమాదేవి. జయమ్మ శ్రీనివాసులు.రుక్మిణి సి ఆర్ పి విజయసింహ మాజీ సర్పంచ్ మొగిలన్న కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును నిరాకరించిన ఐకెపి సిబ్బంది రోడ్ ఎక్కిన రైతులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వరి ధాన్యము కొనుగోలుకు ఐకెపి సిబ్బంది నిరాకరించడంతో రోడ్డెక్కిన రైతులు వివరాలకు వెళ్ళగా వనపర్తి మండలం పెద్దగూడెం తాండ కు చెందిన గిరిజన రైతులు శనివారం రోజు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్ కు ధాన్యం తీసుకెళ్లగా నిర్వాహకులు కొనుగోలను తిరస్కరించినట్లు గిరిజన రైతులు తెలిపారు. కొనుగోలు ను తిరస్కరించడంతో గిరిజన రైతులు వనపర్తి పెబ్బేరు ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ విషయాన్ని పెద్దగూడెం తాండ బుక్ కీపర్ బాలరాజు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా ధర్నా చేస్తున్న స్థలానికి అధికారులు చేరుకొని గిరిజన రైతులకు నాణ్యవంతంగా లేని వరి కొనుగోలు చేయడం వలన మిల్లర్లు తిరిగి వాపస్ పంపిస్తున్నారని రైతులకు నచ్చ చెప్పారు ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా లేకుండా చూసుకోవాలన్నారు. చెత్త,చెదారము లేకుండా ఉంటేనే ఐకెపి సిబ్బంది కొనుగోలు చేస్తారని తెలపడం తొ రైతులు ధర్నా ఉపసంహరించారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757